మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :226 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 14-01-2025 పేజీలు :4 వెల : 2రూ

# పెట్టుబడంటే తెలంగాణే..

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 13 "పెట్టుబడులంటేనే తెలంగాణ అనేలా ఉండాలి. అందుకు తగ్గట్లుగా మన ప్రణాళికలను రూపొందించాలి. పెట్టుబడులకు గమ్యస్థానంగా ఇప్పటికే దేశంలో అందరి దృష్టిని తెలంగాణ ఆకర్షిస్తోంది. విదేశీ కంపెనీలు కూడా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉంది. దావోస్ పర్యటన సందర్భంగా.. ప్రపంచ ఆర్థిక సదస్సు(డబ్ల్యూఈఎఫ)లో మరిన్ని కంపెనీలను ఆకర్షించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నెల 20 నుంచి దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫకు ఆయన వెళ్లనున్నారు. అంతకంటే ముందు సింగపూర్‌లో పర్యటిస్తారు. ఈ నేపథ్యంలో.. గత ఏడాది దావోసలో జరిగిన డబ్ల్యూఈఎఫ్‌లో కుదుర్చుకున్న ఒప్పందాలు, వాటి పురోగతిపై సోమవారం తన నివాసంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఇతర అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.గత ఏడాది దావోస్ ఒప్పందాల మేరకు ప్రాజెక్టులు ఏయే దశల్లో ఉన్నాయి? ఎన్ని ప్రారంభమయ్యాయి? అనే వివరాలను సీఎం రేవంత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తోందన్నారు. "ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలో జరిగిన అభివృద్ధి పనులు తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయి. తొలి ఏడాదిలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు



వచ్చాయి. గత ఏడాది దావోస్ డబ్ల్యూఈఎఫలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికారులు సీఎంకు ఆయా ప్రాజెక్టుల పురోగతిపై వివరణ ఇచ్చారు. 14 ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులకు ముందుకు వచ్చాయని తెలిపారు. దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయని, వీటిలో 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని వివరించారు. పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఏడు ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉన్నాయని చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబుతో ఆయా కంపెనీల వారీగా పురోగతిని సీఎం చర్చించారు.

# పండుగ వేళ
# అదిరిపోయే న్యూస్..



సంక్రాంతి పండుగ వేళ తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.. తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. గణతంత్ర దినోత్సవం ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత రేషన్ కార్డులు జారీ కానున్నాయి. దీంతో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉన్న వినతుల పరిష్కారం కోసం సర్కారు ముందడుగు వేసినట్లయింది. కొత్త రేషన్ కార్డుల మంజూరుతోపాటు.. పాత రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు.కేబినెట్ సబ్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత కుల గణన సర్వే ఆధారంగా చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, కమిషనర్‌లకు క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం పంపిస్తారు. మండల స్థాయిలో ఎంపీడీవో, యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శిస్తారు.. ఈ సందర్భంగా చదివి వినిపించి చర్చించిన తర్వాత కొత్త రేషన్ కార్డులకు ఆమోదం లభించనుంది.

# కేంద్ర జలసంఘం అధ్యక్షుడిగా ముఖేశ్ కుమార్ సిన్హా



హైదరాబాద్, జనవరి 13 : కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) అధ్యక్షుడిగా ముఖేశ్ కుమార్ సిన్హాను కేంద్ర ప్రభుత్వం నియమించింది. కేంద్ర క్యాబినెట్ నియామక కమిటీ ఆయన పేరును సిఫారసు చేయగా, ఈ మేరకు కేంద్ర సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖ నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ముఖేశ్‌కుమార్ హైదరాబాద్‌లోని గోదావరి యాజమాన్య బోర్డు(జీఆర్‌ఎంబీ) చైర్మన్‌గా పనిచేస్తున్నారు.

# అనర్హులకు పథకాలు అందితే అధికారులదే బాధ్యత

**నమస్తే హైదరాబాద్ :** ఖమ్మం, జనవరి 13 సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అనర్హులను ఎంపిక చేస్తే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హెచ్చరించారు. గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఇందులో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామ్యం కల్పించాలని ఆదేశించారు.




లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లోనే ప్రకటించాలన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను జిల్లా మంత్రితో ఆమోదింపజేసుకొని, మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదించాలన్నారు. ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారుల వివరాలతో గ్రామాల్లో ఫ్లెక్సిలు ఏర్పాటు చేయాలని సూచించారు. సోమవారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీశ్ పాటిల్‌లతో కలిసి భట్టి విక్రమార్క.. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించబోయే సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ జాబ్‌కార్డ్ ఉండి, భూమి లేని వ్యవసాయ కుటుంబాలు ఏడాదిలో 20రోజులు ఉపాధి హామీ పని చేసి ఉంటే.. వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏటా రూ.12వేలు అందజేస్తామన్నారు. జనవరి 26 నుంచి కొత్తరేషన్ కార్డులను అందజేస్తామని, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ పథకాలకు రూ.45వేల కోట్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు వివరించారు.

# మెటాకు స్ట్రాంగ్ కౌంటరిచ్చిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్..



**నమస్తే హైదరాబాద్ :** ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ధీటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో మెటా యాజమాన్యం వ్యాప్తి చేసిన ఆరోపణలు కూడా తప్పని నిరూపితమైందంటూ చెప్పుకొచ్చారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల సంఘం 2024లో ఎన్నికలను సక్రమంగా నిర్వహించలేకపోయిందంటూ వినిపిస్తోన్న విమర్శల నేపథ్యంలో రైల్వే మంత్రి ఇలాంటి ట్వీట్‌తో కౌంటర్ ఎటాక్ చేశారు. అలాగే, పీఎం నరేంద్ర మోడీ పాలనపై ప్రజలకు నమ్మకం కలిగిందని, అందకే 3వసారి విజయం అందించారని అన్నారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలోనూ, ఆ తర్వాత సహాయ కార్యక్రమాలు చేయడంతో పీఎం మోడీ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని ప్రకటించారు. ఈ క్రమంలో ఆయన ట్వీట్ చేస్తూ 'ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో 2024 ఎన్నికలను పకడ్బందీగా జరిగాయి. దాదాపు 640 మిలియన్లకుపైగా ఓటర్లు ఇందులో పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై భారత ప్రజలు తమ నమ్మకాన్ని చూపించారు' అని అన్నారు.ఈ క్రమంలో 2024 ఎన్నికలలో భారతదేశంతో సహా చాలా అధికార ప్రభుత్వాలు కోవిడ్ తర్వాత ఓడిపోయాయనే మిస్టర్ జుకర్‌బర్గ్ వాదన తప్పుగా నిరూపితమైందని తెలిపారు. 800 మిలియన్ల మంది ప్రజటకు ఉచిత ఆహారం నుంచి 2.2 బిలియన్ల ఉచిత వ్యాక్సిన్‌ల వరకు.. అలాగే కోవిడ్ సమయంలో ప్రపంచవ్యాప్తంగా దేశాలకు సహాయం చేయడం నుంచి, భారతదేశాన్ని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నడిపించడం వరకు ప్రధానమంత్రి మోడీ నిర్ణయాత్మక వ్యవరించారరు. అందుకే పీఎం నరేంద్ర మోడీకి 3వ సారి ప్రజలు పట్టం కట్టారు. సుపరిపాలన, ప్రజల విశ్వాసానికి ఇదే నిదర్శనం' అంటూ చెప్పుకొచ్చారు.

# సోనామార్గ్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ..

కాశ్మీర్ లోయలో చలికాలం కురిసే మంచు..రవాణా వ్యవస్థను స్తంభింపజేస్తుంది. లోయను దాటి ఎటు వెళ్లాలన్నా..ఎత్తైన హిమాలయ పర్వత శిఖరాలను దాటి వెళ్లాల్సి ఉంటుంది. పర్వత శ్రేణుల్లో నివసించే గ్రామాలు, పట్టణాలకు బయటి ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా 2లో




# ఢిల్లీలో రాహుల్ ఎన్నికల ప్రచారం షురూ..



2లో





## శిల్పారామంలో సందడిగా సంక్రాంతి సంబరాలు

**నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ :** మాదాపూర్లోని శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భోగిని పురస్కరించుకుని చిన్నారులకు భోగి పళ్ళు ఉత్సవాన్ని నిర్వహించారు. దీంతో పాటుగా హరిదాసుల కీర్తనలు, ఎరుకలసాని, బుడబుక్కలు, జంగమదేవరులు, పిట్టల దొర వేషాలతో అలరించగా, గంగిరెద్దుల విన్యాసాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం సంక్రాంతి, గొబ్బిళ్ల పాటలతో అలరించగా, రేణుక ప్రభాకర్ బృందం గోదా కళ్యాణం కూచిపూడి నృత్య రూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

## గాలిపటం ఎగురవేస్తూ విద్యుదాఘాతంతో బాలుడి మృతి



మహమ్మదాబాద్ జనవరి 13 మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం కంచింపల్లి గ్రామంలో సోమవారం విద్యుదా ఘాతంతో బాలుడు మృతి చెందాడు. గ్రామంలో రఘు, చంద్రకళల కుమారుడు మనోజ్‌కుమార్(7) వారి ఇంటి పక్కనే ఉన్న ఇంటిపైకి వెళ్లి గాలిపటం ఎగురవేస్తుండగా తెగి విద్యుత్ తీగలకు వేలాడింది. దాన్ని ఇనుపచువ్వతో తీసే ప్రయత్నం చేసి విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఆ పక్కనే ఉన్న మరో బాలుడు కూడా గాయపడ్డాడు. ఇద్దరిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మనోజ్ అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు.

# సోనామార్గ్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ..

తెగిపోతుంటాయి. ఈ పరిస్థితిని నివారించాలంటే పర్వతాలను అడ్డంగా తొలుస్తూ సొరంగాలను నిర్మించాల్సిందే. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అదే పని చేస్తోంది. శ్రీనగర్‌ను..రోడ్డు మార్గంలో నిరంతరం అనుసంధానించేందుకు అన్ని వైపులా టన్నెళ్లను నిర్మిస్తోంది. అందులో భాగంగా సోన్‌మార్గ్ ప్రాంతంలో నిర్మించిన జడ్ మోర్హ్ టన్నెల్‌ను.. సంక్రాంతి పండుగ పూట ప్రధాని మోదీ ప్రారంభించి దేశ ప్రజలకు అంకితమిచ్చారు.

6.5 కిలోమీటర్ల పొడవైన జెడ్ మోర్హ్ టన్నెల్‌ను..ప్రధాని మోదీ కొద్దిసేపటి క్రితమే ప్రారంభించారు. దీని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 2,700 కోట్లు వెచ్చించింది. ఈ టన్నెల్ శ్రీనగర్%-% సోనామార్గ్ మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడంతో పాటు హిమపాతం వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి నిరంతరాయంగా కనెక్టివిటీని అందిస్తుంది. హిందూ తీర్థయాత్రల్లో అత్యంత క్లిష్టమైన 'అమర్‌నాథ్ యాత్ర'లో సోనామార్గ్ ఒక కీలక మజిలీ. బాల్తాల్ బేస్ క్యాంప్ చేరుకోవాలంటే సోనామార్గ్ పట్టణాన్ని దాటుకుని వెళ్లాల్సి ఉంటుంది. పైగా అమర్‌నాథ్ యాత్రలో హెలీకాప్టర్ ద్వారా వెళ్లేవారు సోనామార్గ్‌లోని హెలీప్యాడ్ నుంచే వెళ్లాల్సి ఉంటుంది. ఆధ్యాత్మికంగానే కాదు, పర్యాటకంగానూ సోనామార్గ్ కీలక ప్రాంతం.ఆధ్యాత్మకం, పర్యాటకం కంటే కూడా భారత ప్రభుత్వానికి ఈ టన్నెల్ వ్యూహాత్మకంగా కీలకం. జమ్ము-కాశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల్లోని ద్రాస్, కార్గిల్ సెక్టార్లలో భద్రతా విధులు నిర్వహించే సైనికులకు సైతం ఈ టన్నెల్ కీలకం. మొత్తంగా..కశ్మీర్ లోయలో నిర్మించిన జెడ్ మోర్హ్ టన్నెల్.. శీతాకాలపు హిమపాతం ఇబ్బందులను తొలగించడడంతోపాటు స్పెషల్ అట్రాక్షన్‌గా మారుతుంది.

## ఢిల్లీలో రాహుల్ ఎన్నికల ప్రచారం షురూ..

ప్రధాని నరేంద్ర మోదీ, ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ (%ఖుష్ట్రబశ్రీ +ఖుఅస్త్రఱ%) తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. నిత్యవసర సరకుల ధరలను నియంత్రించడంలో వారిద్దరూ విఫలం చెందారని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సీలాంపూర్ ఏరియాలో జరిగిన తన తొలి ఎన్నికల ప్రచార సభలో.. ధరాఘాతంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారని రాహుల్ గాంధీ అన్నారు. ద్రవ్యోల్బణం కారణంగా పేదవారు మరింత పేదవారు అవుతుండగా.. ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ కోసం కోటీశ్వరులు అంబానీ, అదానీలు మార్కెటింగ్ చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. అంబానీ, అదానీలకు వ్యతిరేకంగా ప్రధాని మోదీ, అర్వింద్ కేజ్రీవాల్ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదన్నారు. మోదీ, కేజ్రీవాల్ వారికి వ్యతిరేకంగా మాట్లాడటం మీరెప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు. బిల్లియనీర్ల దేశం మనకు అవసరం లేదని రాహుల్ గాంధీ అన్నారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ రెండూ ద్వేషాన్ని రెచ్చగొడుతున్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తాను కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 4000 కిలో మీటర్లు పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రతిరోజూ దాడి చేస్తున్నారని ఆరోపించారు. అంబానీ, అదానీలు యావత్ దేశాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నారని.. అన్ని వ్యాపారాలను నియంత్రిస్తున్నారన్నారు. ఢిల్లీని ప్యారిస్ నగరంలా మారుస్తామని కేజ్రీవాల్ గతంలో చెప్పుకున్నారని గుర్తుచేశారు. అయితే అవినీతి నిర్మూలన, కాలుష్య నియంత్రణ, ద్రవ్యోల్బణ నియంత్రణలో కేజ్రీవాల్ విఫలం చెందారని ఆరోపించారు. బీసీలకు రిజర్వేషన్లు, కుల గణనకు మద్ధతు ఇస్తున్నారో లేదో ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్‌ని ప్రశ్నించాలన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**కాజీపేట, జనవరి 13 (నమస్తే హైదరాబాద్)** హనుమకొండ జిల్లాలోని కాజీపేట మండలం 63వ డివిజన్ లో ఆరుట్ల రామచంద్రారెడ్డి కాలనీ ఏ ఆర్ ఆర్ కాలనీ లో భారతీయ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, సిపిఐ శాఖ కార్యదర్శి రాస మల్ల దీన ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో సంక్రాంత్రి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ హాజరై మాట్లాడుతూ మహిళలు అన్నిరంగంలో ముందుండాలని, వారికి సమాన అవకాశాలు కల్పించాలని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉంటారని క్రీడలు పోటీతోత్వంలో ముందుకు వస్తున్నారని దేశంలో చట్టసభలలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, చదువుల్లో విద్యార్థుల్లో ముందుకు దూసుకుపోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కాజీపేట మండల కార్యదర్శి మునిగాల బిక్షపతి, సహాయ కార్యదర్శి మాలోత్ శంకర్, బి ఓ సి బిల్డింగ్ నిర్మాణ కన్స్ట్రక్షన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాస మల్ల కుమార్, బండ్లోజు రాజమణి ముగ్గుల పోటీల్లో 15 మంది వారికి ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేయశారు.

## నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌పై వేటు

సుభాషనగర్, జనవరి 13నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్‌ను సోమవారం విధుల నుంచి తొలగిస్తూ వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులిచ్చారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు పడుతున్న ఇబ్బందుల గురించి 'ఆంధ్రజ్యోతి'లో ఆదివారం ప్రచురితమైన 'స్ట్రెచర్ లేక.. సిబ్బంది రాక.. భార్యను భుజాలపై మోసుకెళ్లిన భర్త' అనే కథనానికి స్పందించిన డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండటం ఆ మరునాడే నిబంధనలకు విరుద్ధంగా ఆమె జన్మదిన వేడుకలను చాంబర్‌లో నిర్వహించడం వివాదాస్పదమైంది.



## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్

**కాజిపేట్ జనవరి 13 నమస్తే హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్

ఈ సందర్భంగా డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ, అందరి జీవితాల్లో నరికొత్త వెలుగులు నింపాలని,సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే, సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని,సంక్రాంతి సందడి, కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ, ఆర్టీఐ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మరొక్కసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## నియోజక వర్గ ప్రజలకు భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్

**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 13)**
తుంగతుర్తి నియోజక వర్గ ప్రజలు భోగ భాగ్యాలతో జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపుకుని సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ నియోజకవర్గ ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో సిఎం.రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు పాడి పంటలతో పాటు ప్రభుత్వ పథకాలు,పండుగలన్నింటినీ ఆనందంగా జరుపు కుంటున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.అందుకు ప్రజలంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సావాల మధ్య ఈ పండగలను జరుపు కోవాలనీ కోరారు.ప్రధానంగా ఈ పండగ సందర్భంగా పతంగులు ఎగుర వేసే ప్రతి ఒక్కరు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



# శ్రీ గిరి శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మెట్టు బాల్ రెడ్డి దంపతులు

**పోచారం జనవరి 13 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్షిప్ లో కొలువైయున్న శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పోచారం మున్సిపాలిటీ 9వ వార్డ్ కౌన్సిలర్ మెట్టు లీలా బాల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ గిరి శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ప్రజలందరినీ చల్లగా ఉండే విధంగా చూడాలని ఆ దేవుని కోరుకున్నానని ప్రజలందరూ ఆనందంగా భోగి, సంక్రాంతి కనుమ పండుగలను, జరుపుకోవాలని అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ హరి శ్రీనివాస్, సెక్రెటరీ నవీన్, జెయింట్ సెక్రెటరీ కేవీఎల్ నరసింహారావు, కోశాధికారి సాయికుమార్, మెంబర్స్ రామకృష్ణ, అభిలాష్ రాజేశ్వరి భవాని సుజాత వైదేహి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పండగపూట శాంతించిన పసిడి.

పండగ పూట పసిడి ధరలు కాస్త శాంతించినట్టుగా కనిపిస్తుంది. కొత్తయేడాది ఆరంభం నుంచి ఆగకుండా పరుగులు పెడుతున్న పుత్తడి ఎందుకో కాసేపు ఆగిందని చెప్పాలి. సంక్రాంతి సందర్భంగా బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకుంటున్న వారికి ఇది ఒకింత శుభవార్తగానే చెప్పాలి. జనవరి 12 ఆదివారంతో పోల్చుకుంటే ఈ రోజు బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల నమోదైంది. ఇవాళ దేశవ్యాప్తంగా బంగారం ధర 22 క్యారెట్స్ గ్రాముకు రూ 7,299గా నమోదైంది. అటు, 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 7,963గా కొనసాగుతోంది.జనవరి 13న ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 79,630 వద్ద కొనసాగుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 72,990గా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 79, 790కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 73, 140కి చేరుకుంది.ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 79, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 72, 990కి చేరింది. వెండి ధరలు కేజీకి వంద రూపాయలు తగ్గాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 79, 630, రూ. 72, 990
విజయవాడలో రూ. 79, 630, రూ. 72, 990
విశాఖపట్నం రూ.79, 630, రూ. 72, 990
ఢిల్లీలో రూ. 79, 790, రూ. 73, 140
ముంబైలో రూ. 79, 630, రూ. 72, 990
వడోదరలో రూ. 79, 690, రూ. 73, 040
కోల్‌కతాలో రూ. 79, 630, రూ. 72, 990
చెన్నైలో రూ. 79, 630, రూ. 72, 990
బెంగళూరులో రూ. 79, 630, రూ. 72, 990
కేరళలో రూ. 79, 630, రూ. 72, 990
పుణెలో రూ. 79, 630, రూ. 72, 990

# అంగరంగ వైభవంగా శ్రీ గోదారంగనాథ స్వాముల కళ్యాణం



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 13)**
నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో లోక కల్యాణార్ధం శ్రీ రెండో భద్రాద్రిగా కొలువైన శ్రీ శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సారధ్యంలో చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో దేవాలయ అర్చకులు కురేశం సంతోష్ కుమార్ ఆచార్యులు, సాకేతపురం నాగేంద్ర ఆచార్యులు దేవాలయంలో ధనుర్మాస (మార్గశిర) బహుళ పౌర్ణమి శుభ సందర్భంగా సోమవారం శ్రీ గోదారంగనాథ స్వామి వార్ల కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో అనేక మంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని , స్వామి వారి కల్యాణం అన%శీ%తరం తీర్ధ ప్రసాదాలు, భోజనాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, నాతి వీరమల్లు, శంకరయ్య, నాగమణి, సోమయ్య, యాదగిరి, భిక్షం, కోట కృష్ణారెడ్డి,లలిత, కాశిరెడ్డి రాంరెడ్డి, శేఖర్ రెడ్డి విద్యాసాగర్ రెడ్డి, కరుణ మందడి శ్రీధర్ నిహారిక పర్వతం శ్రీనివాస్, నిర్మల దాసరి వెంకన్న నాగమణి దంపతులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సందర్భంగా వెంపటిలో ముగ్గుల పోటీలు

## బహుమతులు ప్రధానం చేసిన దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 13:**
తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి ఎనగందుల అశ్విని ద్వితీయ బహుమతి పీ దీక్షిత తృతీయ బహుమతి అనూష స్పెషల్ బహుమతి మహేశ్వరి కన్సోలేషన్ బహుమతి రాజ్యలక్ష్మి గెలుపొందారు. గెలుపొందిన ఆడపడుచులకు దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలు ఇంత పెద్ద ఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని, అన్ని రంగాలలో కూడా యువత పోటీపడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, ఎనగందుల మల్లేష్, భాషబోయిన వెంకన్న , మాజీ సర్పంచ్ లు అబ్బగాని పద్మ సత్యనారాయణ కొండగడుపుల నాగయ్య, తునికి సాయిలు, కొండగడుపుల యాకయ్య కటికిరెడ్డి వెంకన్న సుదగాని రాజయ్య కొండ వెంకన్న అబ్బ గాని ఎల్లయ్య పసుపులేటి నాగయ్య గ్రామ ప్రజలు మహిళలు యువకులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ జాతి ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది - ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ

**-దేశ, రాష్ట్ర రాజకీయాలలో మచ్చ లేని మాదిగ బిడ్డగా గుర్తింపు**
**-మంద జగన్నాథం మరణం బాధాకరం**
**-వెయ్యి గొంతులు లక్ష డప్పులు రదయాత్ర సన్నాహక ప్రదర్శనను జయప్రదం చేయండి**

**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 13)**
మాదిగ జాతి ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని, నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంటు సభ్యులు మంద జగన్నాథం మరణించడం బాధాకరమని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి, నాగారం మండలం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బొజ్జ సైదులు మాదిగ అన్నారు. నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంటు సభ్యులు మంద జగన్నాథం అనారోగ్య కారణంగా హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆదివారం మరణించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మాదిగ కళామండలి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో నాగారం మండల కేంద్రంలో సోమవారం మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు సార్లు పార్లమెంటుకు ఎన్నికై దేశ రాష్ట్ర రాజకీయాలలో మచ్చలేని మాదిగ బిడ్డగా గుర్తింపు తెచ్చుకున్నారని, అనగారిన వర్గాల ప్రజల పక్షాన పార్లమెంటులో పలుమార్లు ఆయన గళం వినిపించారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అలాగే మాదిగ జాతి కోసం ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. అదేవిధంగా ఈనెల 15వ తారీఖు నుండి జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు రథయాత్ర సన్నాహక ప్రదర్శనకు ప్రతి మండలం నుండి 50 మంది కళాకారులు డప్పులతో వచ్చి జయప్రదం చేయాలని, అలాగే ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్ లో అనగారిన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి సూర్యాపేట జిల్లాలోని ప్రతి మాదిగ బిడ్డ డప్పుతో వచ్చి వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ కళా మండలి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ మాదిగ, మాదిగ కళామండలి నాగారం మండల అధ్యక్షులు వంగూరి నరేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు,గణపురం ప్రసాద్,ఈదుల రమేష్ మాదిగ, చిప్పలపల్లి రాములు, సోమ నరసయ్య, పాల్వాయి మల్లన్న, చిప్పలపల్లి సోమయ్య, మల్లెపాక సోమయ్య, అంజయ్య, గద్దల సైదులు, పాల్వాయి పరశురాములు, కడియం శ్యామ్, చిప్పలపల్లి సురేష్, చిప్పలపల్లి వెంకన్న,మల్లెపాక రవీందర్, చిప్పలపల్లి లాజర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్.. పండగ పూట తెలంగాణలో పొలిటికల్ ఫైట్..

బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్.. పండగ పూట తెలంగాణలో పొలిటికల్ ఫైట్ కొనసాగుతుంది. నిన్న కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో కౌశిక్ రెడ్డి తనను దూషించారని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్. కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఈ కేసులో సంజయ్ స్టేట్ మెంట్ రికార్డ్ చేశారు పోలీసులు.. కలెక్టర్‌లో కొట్లాట విషయంలో కౌశిక్ రెడ్డిపై ఇప్పటికే మూడు కేసులు నమోదయ్యాయి. సంజయ్ పీఏ ఫిర్యాదుతో ఒక కేసు నమోదు చేశారు పోలీసులు. సమావేశంలో గందరగోళానికి కారణమయ్యారన్న %=ఙూ% మహేశ్వర్ ఫిర్యాదుతో రెండో కేసు నమోదు చేశారు. తన పట్ల దురుసుగా ప్రవర్తించారని గ్రంథాలయ చైర్మన్ మల్లేశం ఇచ్చిన ఫిర్యాదుపై మూడో కేసు నమోదు చేశారు పోలీసులు.. మొత్తంగా కౌశిక్ రెడ్డిపై 3 కేసులు నమోదయ్యాయి.. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ పోలీసులు కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేశారు.. పాడి కౌశిక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కరీంనగర్ వన్ టౌన్ కు తరలిస్తున్నారు.కరీంనగర్ లో నిన్నటి సమావేశంలో కౌశిక్‌రెడ్డి తనపై దాడి చేశారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొంటున్నారు.. తాను ఎవరినీ దూషించలేదని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్‌లో చేరినవారు రాజీనామా చేశారా అని ఆయన ప్రశ్నించారు.. కేసీఆర్ క్షమాపణ చెబితే తానే రాజీనామా చేస్తానని సంజయ్ పేర్కొన్నారు.కాగా.. ఈ ఘటనపై కాంగ్రెస్.. బీఆర్ఎస్ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. అయితే, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కేసులు నమోదు చేయడాన్ని బీఆర్ఎస్ తప్పుబడుతోంది. సంజయ్ రెచ్చగొట్టడం వల్లే కౌశిక్‌కు కోపం వచ్చింది. ఆవేశంలోనే అలా ప్రవర్తించారని బీఆర్ఎస్ వాదిస్తోంది. ఒక ఎమ్మెల్యేను పోలీసులు లాక్కెళ్లడాన్ని ఖండించారు ఎమ్మెల్యే గంగుల కమలాకర్. పోలీసులు వెంటనే కౌశిక్‌రెడ్డిపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై రసమయి బాలకిషన్ ఫైర్ అయ్యారు. సంజయ్‌పై కౌశిక్ రెడ్డి దాడి చేశారని ఆరోపిస్తున్నారని.. కానీ తనపై ఎవరూ దాడి చేయలేదని ఆయన చెప్పారన్నారు. అలాంటప్పుడు కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.

కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్‌రెడ్డి ఓ సైకోలా ప్రవర్తించారని మండిపడ్డారు. ఫిరాయింపులపై ముందు బీఆర్ఎస్‌ను ప్రశ్నించాలన్నారు. మొత్తంగా కాంగ్రెస్ నేతల వార్నింగ్‌లు, బీఆర్ఎస్ నేతల కౌంటర్లు.. రాజకీయంగా వేడిపుట్టిస్తున్నాయి. ఆదివారం ఏం జరిగిందంటే.. కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. ప్రభుత్వ పథకాలపై చర్చ జరుగుతున్న సమయంలో.. ఒక్కసారిగా ఎమ్మెల్యే సంజయ్ దగ్గరకు వెళ్లారు కౌశిక్ రెడ్డి. ఏ పార్టీ నీదంటూ నిలదీశారు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆవేశంలో చేయి చేసుకున్నంత పనిచేశారు. పక్కనే ఉన్న వాళ్లంతా వారిని సముదాయించే ప్రయత్నం చేశారు అయినా వెనక్కి తగ్గకపోవడంతో ఇరువుర్ని బయటకు తీసుకెళ్లారు.




# బాధలోనూ ఫన్ ఉంటుంది : సమంత





స్టార్ హీరో సమంత గత ఏడాది మయో సైటిస్ వ్యాది కారణంగా చాలా బాధ పడ్డ విషయం తెల్సిందే. ఏకంగా ఏడాది కాలం పాటు ఆమె షూటింగ్స్‌కి దూరంగా ఉంది. ఆమె నటించిన సినిమాలు ఈ మధ్య కాలంలో పెద్దగా రావడం లేదు. చాలా కాలం క్రితమే నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 2024లో ప్రేక్షకులను పెద్దగా ఎంటర్‌టైన్ చేయని సమంత 2025లో మాత్రం రెండు మూడు సినిమాలతో రావాలని చాలా పట్టుదలతో ఉంది. ఇప్పటికే ఆమె కొన్ని సినిమాలు కమిట్ అయ్యి షూటింగ్స్ సైతం చేస్తుంది. కానీ ఆమెను వరుసగా అనారోగ్య సమస్యలు వేధిస్తున్న కారణంగా ఈ ఏడాదిలో ఆమె అనుకున్న టార్గెట్ రీచ్ అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.


హీరోయిన్‌గా సమంతకు మంచి డిమాండ్ ఉంది. అయినా ఆమె వరుస సినిమాలు చేయడం లేదు. లేడీ ఓరియంటెడ్ సినిమాలను ఆచితూచి ఎంపిక చేసుకుంటుంది. వెబ్ సిరీస్‌లపై ఆసక్తి ఎక్కువగా చూపిస్తుంది. తాజాగా ఈమె చికెన్ గున్యా సమస్యతో బాధ పడుతున్నట్లు చెప్పుకొచ్చింది. మెల్ల మెల్లగా ఆ జబ్బు నుంచి సమంత బయట పడుతోంది. ఆ విషయాన్ని స్వయంగా సమంత చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఎప్పటిలాగే తన హెల్త్ అప్‌డేట్‌ను ఇచ్చిన సమంత చికెన్ గున్నా నుంచి కోలుకోవడం కోసం వర్కౌట్‌లు చేస్తున్నట్లు చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తాను చికెన్ గున్యాకి సంబంధించిన చికిత్స తీసుకుంటూ వర్కౌట్‌లు చేస్తున్నాను అంది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్ల నొప్పులను పోగొట్టుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నంలోనూ ఫన్ ఉంది అంటూ ఈమోజీలను షేర్ చేసింది. విపరీతమైన ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులతో బాధ పడుతున్న సమంత తన బాధను చూపించే విధంగా ఈమోజీలను షేర్ చేసింది. బాధలోనూ జిమ్‌లో సమంత వర్కౌట్‌లు చేస్తుందట. చికెన్ గున్యా వల్ల వచ్చే తీవ్రమైన నొప్పులను పోగొట్టుకోవాలి అంటే ఇలాంటి వర్కౌట్‌లు చేయాలి అంటూ కొందరు సమంతకు సలహాలు ఇస్తున్నారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలను తన డైట్, తన వర్కౌట్‌లతో పోగొట్టుకున్న సమంతకు ఈ చికెన్ గున్యా కీళ్ల నొప్పులు పెద్ద సమస్య కాకపోవచ్చు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సమంత నటించి 'సిటాడెల్' వెబ్ సిరీస్‌కి మంచి స్పందన లభించింది. ప్రస్తుతం మా ఇంటి బంగారం అనే సినిమాలో సమంత నటించేందుకు రెడీ అవుతుంది. అంతే కాకుండా సమంతతో ఒక వెబ్ సిరీస్‌కు ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ప్లాన్ చేస్తున్నాడు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి అంటూ బాలీవుడ్ మీడియాలో ఆ మధ్య కథనాలు వచ్చాయి. సమంత కోలీవుడ్, టాలీవుడ్‌లో సినిమా ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరిస్తుందని తెలుస్తోంది. ముందు ముందు ఆమె నుంచి కేవలం హిందీ సినిమాలు, సిరీస్‌లు మాత్రమే వస్తాయేమో అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాగ చైతన్య నుంచి విడి పోయిన తర్వాత సమంత మెల్ల మెల్లగా టాలీవుడ్‌కి దూరం అవుతూ వస్తుంది. మంచి డిమాండ్ ఉన్నా సినిమాల్లో నటించేందుకు ఆసక్తి చూపడం లేదు.

# నిత్యా మీనన్.. షేక్ హ్యాండ్ వద్దు, ముద్దుకు మాత్రం ఓకే..!



నిత్యా మీనన్ గురించి టాలీవుడ్ ఆడియన్స్ కి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. ఎన్నో సినిమాలతో తన సహజమైన నటనతో అలరించిందీ బబ్లీ బ్యూటీ. అయితే తెలుగులో పెద్దగా అవకాశాలు రాకపోవడంతో, ఈ మధ్య కాలంలో ఇతర భాషల మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం నాలుగు తమిళ చిత్రాల్లో హీరోయిన్ గా నటిస్తోంది. వాటిల్లో 'కాదలిక్క నేరమిల్లై' మూవీ పొంగల్ కి రిలీజ్ అవుతోంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్ లో నిత్య ప్రవర్తన ఇప్పుడు సోషల్ మీడియాలో ఆమెపై విమర్శలు వచ్చేలా చేసింది. 'కాదలిక్క నేరమిల్లై' సినిమాలో కోలీవుడ్ స్టార్ జయం రవికి జోడీగా నటించింది నిత్యా మీనన్. తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ నిర్మాణంలో, ఆయన సతీమణి కిరుతిగ ఉదయనిధి దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కుతోంది. సంక్రాంతి స్పెషల్ గా జనవరి 14న రిలీజ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో భాగంగా ఇటీవల చెన్నైలో ఓ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ఇష్టపడని నిత్య, మరొకరికి ముద్దు పెట్టడం చర్చనీయాంశంగా మారింది. నిత్యా మేనన్ మాట్లాడటానికి స్టేజ్ మీదకు వచ్చే సమయంలో, అక్కడే ఉన్న ఈవెంట్ మేనేజర్ ఆమెకు స్వాగతం పలుకుతూ షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ప్రయత్నించాడు. అయితే అతనితో చెయ్యి కలపడానికి ఇష్టపడని నిత్య, ఏదో ఆరోగ్య సమస్య ఉన్నట్లుగా సైగలు చేసి దండం పెట్టి ఊరుకుంది. దీంతో ఆమెను నెటిజన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీనికి కారణం నిత్య వేదిక మీదకు రావడానికి కొన్ని నిమిషాల ముందే, ఆమె మిస్కిన్ కు ముద్దు పెట్టడంతో పాటు జయం రవిని హగ్ చేసుకుంది. 'సైకో' సినిమా చేసిన చనువుతో డైరెక్టర్ మిస్కిన్ బుగ్గ మీద నిత్యా మీనన్ ముద్దు పెట్టింది. మిస్కిన్ సైతం ఆమె చేతిని కిస్ చేసాడు. ఆ తర్వాత అక్కడికి వచ్చిన హీరో జయం రవిని ఆలింగనం చేసుకుంటూ కనిపించింది. కానీ ఈవెంట్ ఆర్గనైజింగ్ టీమ్ లోని వ్యక్తికి మాత్రం షేక్ హ్యాండ్ ఇవ్వడానికి నిరాకరించింది. ఈ నేపథ్యంలో రెండు సందర్భాలను ఒకే వీడియోలోకి తీసుకొచ్చి, వరస్ట్ బిహేవియర్ అంటూ నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. వ్యక్తుల స్థాయిని బట్టి నిత్య ప్రవర్తిస్తోందని, ఇది సరికాదంటూ ఆమెపై ఫైర్ అవుతున్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. నిత్యా మీనన్ తెలుగులో చివరగా 'భీమ్లా నాయక్' మూవీలో పవన్ కళ్యాణ్ కు జోడీగా కనిపించింది.

# కంగనా చెప్పిందంటే చేస్తుందని లెక్క..!



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ గా పేరు తెచ్చుకున్న కంగనా రనౌత్ అంటే అక్కడ స్టార్ హీరోలు కూడా షేక్ అవుతుంటారు. ఆన్ స్క్రీన్ యాక్టింగ్ లోనే కాదు ఆఫ్ స్క్రీన్ కూడా కథానాయికగా తన కామెంట్స్ తో అదరగొట్టేస్తుంది అమ్మడు. ఐతే కంగనా ఏదైనా స్టేట్మెంట్ పాస్ చేసింది అంటే దాని గురించి అందరు చర్చించుకునేలా ఉంటుంది. లేటెస్ట్ గా డైరెక్టర్స్ మీద ఎటాక్ చేస్తూ ఈ భూమ్మీదే అసలు మంచి డైరెక్టర్స్ లేరని అంటుంది. అసలు కంగనా కి ఎందుకు సడెన్ గా డైరెక్టర్స్ మీద ఇంత కోపం వచ్చింది అంటే. కథ ఎలాంటిదైనా సినిమా ఏదైనా అప్పుడు ఇప్పుడు మేల్ డామినేషన్ అన్నది కామన్ అయ్యింది. ఏవో కొన్ని ప్రత్యేకమైన సినిమాలు తప్ప సినిమాల్లో హీరోయిన్స్ ఉన్నారంటే ఉన్నారు అనే చెప్పుకునేలా ఉంటున్నాయి. కొన్ని సినిమాలైతే కేవలం సాంగ్స్ వరకే హీరోయిన్స్ ఇక మిగతా సినిమా అంతా కూడా హీరోల వన్ మ్యాన్ షోనే అనేలా చేస్తున్నారు. ఈ విషయంపై కంగనా ఫైర్ అవుతుంది. సినిమాల్లో హీరోయిన్స్ కు సరైన ప్రాధాన్యత ఇవ్వట్లేదని అంటుంది కంగనా రనౌత్. సినిమాల్లో కథానాయిక ప్రాధాన్యత తగ్గింది. అందుకే తాను డైరెక్టర్ గా మారి కథకు కథానాయికే హీరోగా సినిమాలు చేస్తున్నానని చెప్పుకొచ్చింది.




# కేఎల్ రాహుల్‌కు బీసీసీఐ వార్నింగ్.. చెప్పింది చెయ్ అంటూ..




భారత క్రికెట్ బోర్డు చాలా విషయాల్లో కఠినంగా వ్యవహరిస్తోంది. ఒకప్పుడు ఆటగాళ్ల విషయంలో కాస్త చూసీ చూడనట్లు ఉండేది. కానీ ఇప్పుడు బీసీసీఐ పెద్దలు ప్రతి విషయంలో కచ్చితత్వంతో ఉంటున్నారు. తమ మాట వినని ఆటగాళ్ల మీద కఠిన చర్యలు తీసుకుంటున్నారు. తమను కాదని ఓవరాక్షన్ చేసిన ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ మీద బోర్డు బ్యాన్ విధించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి బీసీసీఐ ఏం చెబితే అదే వింటున్నారు ఆటగాళ్లు. ఈ క్రమంలో తాజాగా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు బోర్డు వార్నింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారంది. అసలు ఏం జరిగింది? రాహుల్‌ను బోర్డు హెచ్చరించడానికి గల కారణాలు ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం..

నో రెస్ట్!

ఇటీవల వరుస క్రికెట్‌తో అలసిపోయాడు కేఎల్ రాహుల్. డొమెస్టిక్ క్రికెట్‌తో పాటు బంగ్లాదేశ్ సిరీస్, న్యూజిలాండ్ సిరీస్, ఆస్ట్రేలియా టూర్.. ఇలా బ్యాక్ టు బ్యాక్ మ్యాచులతో బిజీ అయిపోయాడు. దీంతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ముగియగానే కొన్నాళ్లు విశ్రాంతి తీసుకోవాలని భావించాడు. స్వదేశానికి వచ్చాక రెస్ట్ మోడ్‌లోకి వెళ్లాలని అనుకున్నాడు. దేశవాళీ టోర్నీలకు దూరంగా ఉండాలని అనుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు రెస్ట్ తీసుకొని బ్యాటింగ్ టెక్నిక్స్, ఫిట్‌నెస్‌ను ఇంప్రూవ్ చేసుకోవాలని డిసైడ్ అయ్యాడు. దీంతో వచ్చే నెలలో జరిగే ఇంగ్లండ్ సిరీస్‌లోనూ ఆడొద్దని అనుకున్నాడు. అయితే అతడికి బీసీసీఐ వార్నింగ్ ఇచ్చిందని తెలుస్తోంది. ఆ సిరీస్‌లో తప్పనిసరిగా ఆడాలని ఆదేశించిందట.

యూ-టర్న్!

రాహుల్‌కు తొలుత రెస్ట్ ఇవ్వాలని సెలెక్టర్లు భావించారట. ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగే సిరీస్‌కు అతడికి విశ్రాంతిని ఇవ్వాలని అనుకున్నారట. అయితే ఫిబ్రవరిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియాలోని ప్రతి ప్లేయర్ పూర్తి ఫిట్‌నెస్, ఫామ్‌తో ఉండాలని సెలెక్టర్లు డిసైడ్ అయ్యారట. అందులో భాగంగానే ఆ సిరీస్‌లో ఆడాలని, ప్రిపరేషన్స్ మొదలుపెట్టాలని రాహుల్‌ను ఆదేశించారట. నో రెస్ట్.. ఆడాల్సిందేనని హెచ్చరించారని సమాచారం. కాగా, అప్పట్లో డొమెస్టిక్ క్రికెట్‌లో ఆడాలని అయ్యర్, పంత్‌ను బీసీసీఐ ఆదేశించడం, వాళ్లు మాట వినకపోవడంతో కాంట్రాక్ట్ రద్దు చేయడం తెలిసిందే. దీన్ని దృష్టిలో ఉంచుకొని బోర్డు మాట వినాలని రాహుల్ నిర్ణయించుకున్నాడని వినిపిస్తోంది.




# విద్యా రుణాలు ఎన్ని రకాలు.. వీటికి ఎలా అప్లై చేయాలో తెలుసా...

ప్రస్తుత కాలంలో ప్రధాన నగరాల్లో ఒకటో తరగతికే కొన్ని స్కూల్స్ లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే ఇక ఉన్నత విద్యకు అయ్యే ఖర్చు గురించి ఆలోచిస్తే కోట్లు అవుతాయని చెప్పవచ్చు. ప్రవేశ పరీక్షల కోసం కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు ఫీజులు, ఆ తర్వాత కాలేజీ ఫీజులు, జీవన వ్యయాలు మొదలైనవి విద్యార్థుల తల్లిదండ్రులపై భారంగా మారుతున్నాయి. మీరు విదేశాలలో చదువుకోవాలనుకుంటే, ఈ మొత్తం ఇంకా గణనీయంగా పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో విద్యా రుణం చాలా ముఖ్యమైనదని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో విద్యార్థి తన చదువు పూర్తయి, ఉద్యోగం పొందిన తర్వాత కూడా ఈ రుణాన్ని తిరిగి చెల్లించవచ్చు. మన దేశంలో వీటి కోసం రూ. 10 లక్షల నుంచి కోటి రూపాయల వరకు విద్యా రుణాలు పలు బ్యాంకులు అందిస్తున్నాయి. అయితే ప్రస్తుతం మనకు ఎన్ని రకాల విద్యా రుణాలు ఉన్నాయి. వాటి లక్షణాలు ఏంటి, ఎలా దరఖాస్తు చేసుకోవాలనేది ఇక్కడ తెలుసుకుందాం.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..